నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం అక్టోబర్ 15, 2023 www.navatelangana.com

లింగంపేట్‌లో వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-లింగంపేట్

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం శెట్టిపల్లి చౌరస్తా వద్ద శనివారం పలు వాహనాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం ఎన్నికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన తనిఖీ బృందం శనివారం లింగంపేట్ మండలం మేంగారం రోడ్డు వద్ద ఫ్లేయింగ్ కార్డ్స్ వాహనాలను అలాగే వ్యక్తులను సోదాలు చేసి వివరాలు కనుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి తనిఖీ బృందం ఫ్లేయింగ్ కార్డ్స్ తనిఖీలు చేశారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

బీ ఫార్మసి విద్యార్థి ఆత్మహత్య

- రైలుకింద దూకి బలవన్మరణం

నవతెలంగాణ-రామారెడ్డి

మంచి చదువులు చదివి, ఉన్నత స్థానంలో స్థిరపడి, తల్లిదండ్రులకు, కుటుంబానికి అండగా ఉంటాడని భావించిన తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తూ.. బీఫార్మసీ చదువుతున్న కొడుకు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గోకుల్‌తండాలో విషాదం నింపింది. కష్టపడి వ్యవసాయం చేస్తూ కొడుకును బీఫార్మసీ చదివిస్తున్న తల్లిదండ్రులకు, కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చాడు. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని గోకుల్ తాండాకు చెందిన బాదావత్ లక్ష్మి, మోహన్ లకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు బతుకుతెరువు కోసం గల్ఫ్ దేశం వెళ్ళగా, రెండవ కుమారుడు బాదావత్ అనిల్ (18) ఖమ్మంలో బీఫార్మసీ చదువుతున్నాడు.



వివరాలు మెయిన్‌లో..

ఎన్నికల వేళ జంపింగ్ జిలానీలు

- మొన్న కాంగ్రెస్‌లో..
  నేడు బీఆర్ఎస్‌లో

నవతెలంగాణ-బోధన్


మొన్న కాంగ్రెస్‌పార్టీలో చేరిన దిగంబర్..


తాజాగా ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి

ఎన్నికల చిత్ర, విచిత్రాలు షురూ అయ్యాయి. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో చేరుతారో.. మళ్లీ ఏ పార్టీలోకి మారుతారో తెలియని పరిస్థితి. మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిగంబర్ మూడు రోజుల క్రితం.. కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపనకు ప్రచారం చేసిన సందర్భంగా కాంగ్రెలోకి చేర్చుకొని కండువా కప్పారు. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నాయకుడు దిగంబర్ శనివారం యువజన విభాగం అధ్యక్షులు గణేష్ పటేల్ సహకారంతో జాడీజమాల్ పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ దిగంబర్ ను బీఆర్ఎస్ పార్టీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. తమ పార్టీ నాయకుడిని కాంగ్రెస్ పార్టీల వారు బలవంతంగా చేర్చుకున్నారని అది సమంజసం కాదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇలా ఒకే వ్యక్తి అటు కాంగ్రెస్‌లో చేరి, బీఆర్ఎస్ లో రావడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

పేద మహిళలకు చీరలు పంపిణీ

- మతసామరస్యం చాటిన హైకోర్టు న్యాయవాది భార్య ఇస్రత్‌ఖాద్రి

నవతెలంగాణ-లింగంపేట్

సేవ చేసే వారికి కులమతాలు అడ్డు రాదని ఏ కులం వారికైనా సేవ చేయవచ్చని రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది, రాష్ట్ర జలమండలి సభ్యులు మమ్మద్ మోహినమ్మద్ ఖాద్రి భార్య ఇస్రాత్ ఖాద్రి మెహర్ నిషా బేగం అన్నారు. శనివారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఆమె నివాసంలో 300 మంది నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. బతుకమ్మ పండుగ సమీపించడంతో పేదల ఆడపడుచుల జీవితాల్లో కొత్త వెలుగును నింపేందుకు ప్రతి ఏటా స్వచ్ఛందంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ సాంస్కృతికి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. బతుకమ్మ పండుగ దృష్టిలో ఉంచుకొని పేదింటి మహిళలకు వృద్దులకు చీరలు పంపిణీ చేసి వారికి భరోసానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మెహర్ ఉన్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఇస్రత్‌ఖాద్రి

ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై నిరంతర పర్యవేక్షణ

- సీ-విజిల్‌లో వచ్చిన ఫిర్యాదులు 100 నిమిషాల్లో పరిష్కరించాలి
- కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఇందుకోసం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ లో సి - విజిల్ యాప్, ఈ-సువిధ, వ్యయ నియంత్రణ, మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ . మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ పనితీరును ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి పరిశీలించారు. అనంతరం నోడల్ అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ఉల్లంఘనపై 1950 టోల్ ఫ్రీ నెంబరు, ఎన్నికల కంట్రోల్ రూమ్ నెం.8468223060, సీ-విజిల్‌కు వచ్చే ఫిర్యాదులపై అప్రమత్తంగా ఉంటూ ఫిర్యాదు అందిన వంద నిముషాలలో పరిష్కరించాలన్నారు. ఎన్నికలలో జరిగే అక్రమాలు, కోడ్ ఉల్లంఘనపై ప్రజలు ఫిర్యాదు చేయుటకు ఎన్నికల సంఘం సి -విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టిందని కంట్రోల్ రూమ్‌లో 24/7 పనిచేసే ఈ టీమ్ ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందంతో అనుసంధానమై ఫిర్యాదు వచ్చిన వంద నిముషాలలో దర్యాప్తు చేసి ఫిర్యాదీదారునికి సమాచారమందిస్తుందని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతుందని అన్నారు. సి-విజిల్ యాప్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ నందు డౌన్‌లోడ్ చేసుకొని కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన ఫోటో ఒకటి తీసి దానిని యాప్‌లో అప్లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు ఆశ చూపినా, ప్రలోభ పెట్టినా, మద్యం సరఫరా చేసినా నేరపూరిత చర్యలతో భయ భ్రాంతులకు గురి చేసినా, ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రవాణా చేసినా, మతపరమైన ప్రసంగాలు చేసినా, తప్పుడు వార్తలు, పెయిడ్ వార్తలు వంటి ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగినట్లు భావించినా వాటికి సంబంధించిన ఫోటో లేదా వీడియో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో నాయకులతో కూడిన ఫ్లెక్సీలు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధుల ఫోటోలు, ఇలాంటి కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే వాటిని యాప్‌లో ఒక్క క్లిక్‌తో అప్‌లోడ్ చేయవచ్చన్నారు. ఏంసిఏంసి. కమిటీ సభ్యులు వివిధ వార్తాపత్రికలతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా ప్రసారమయ్యే ప్రకటనలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రచారం కోసం అవసరమయ్యే అనుమతులు సకాలంలో ఇవ్వాలని సూచించారు. చెల్లింపు వార్తలు, అనుమతులు లేకుండా టి.వి.లలో ప్రసారం అయ్యే వాటికి, సామాజిక మాధ్యమాలలో తప్పుడు వార్తలకు వెంటనే స్పందించాలన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల విధివిదానాలను సూచించే పుస్తకాలను పవిత్రగ్రంధాలుగా బావించి పూర్తిగా చదివి తమ విభాగానికి సంబందించిన అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు కిషన్, సురేందర్ కుమార్, శాంతికుమార్, సతీష్ యాదవ్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమావేశమై మాట్లాడుతున్న కలెక్టర్


కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న నూతన ఎస్పీ సింధుశర్మ

అనుకోని ప్రమాదం.. దూసుకొచ్చిన మృత్యువు

- రెప్పపాటులో ఘోరం..
- ప్రమాదానికి గురైన బస్సులో నుంచి దిగుతుండగా.. డీసీఎం ఢీకొనడంతో నలుగురు మృత్యువాత
- పండుగకోసం ఇండ్లకు వెళ్తుండగా విషాదం


ప్రమాదానికి కారణమైన డీసీఎం.. బస్సు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అనుకోని ప్రమాదంతో ఊహకందని విషాదం నెలకొంది. బస్సు, లారీ ఢీకొనడంతో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేవని ప్రమాదం తప్పిందని ఊపిరిపీల్చుకునే లోగానే.. బస్సులో నుంచి దిగుతున్న వారిపై నుంచి డీసీఎం దూసుకెళ్లడంతో ప్రదీప్ (20), జీతు (32), దుర్గేష్ ప్రసాద్ (19), జ్ఞానేష్ (22) నలుగురు మృత్యువాత పడ్డారు. డీసీఎం వేగం దాటికి మృతిచెందిన వారి శరీర భాగాలు నుజ్జునుజ్జు అయ్యాయి. మృతులంతా ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘోర ప్రమాదం నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చంద్రయాన్‌పల్లిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పండుగ కోసం ఇండ్లకు వెళ్తుండగా దారుణం చోటుచేసుకుంది.

వివరాలు మెయిన్‌లో..

ఓటింగ్‌శాతం పెరిగేలా సృజనాత్మకతతో షార్ట్‌ఫిల్మ్ తీయండి

- కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా తమ మేదస్సులకు పదునుపెట్టి సరికొత్త ఆలోచనలతో వివిధ రకాల స్క్రిప్ట్ రూపొందించి ఒకటి, రెండు నిముషాల నిడివి గల మంచి డాక్యుమె ంటరీలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టి.ఎస్.ఎస్. కళకారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో కలిసిన కళాకారుల బృందంతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం బాగున్నా పట్టణ ప్రాంతాలలోని యువతలో కొంత నిర్లిప్తత కారణంగా ఓటింగ్ శాతం తక్కువగా ఉందని అన్నారు. పోలింగ్ రోజు సెలవే కదా అని, ఓటింగ్ క్యూ లైన్‌లో నిలబడాలా అనుకొని సెలవును సరదాగా గడుపుదామనే ఆలోచన ధోరణి నేటి యువతలో ఉందని అన్నారు. ఓటు విలువ, ఆవశ్యకతపై విస్తృత అవగాహన కల్పించవలసిన అవసరమున్నదని అన్నారు. ప్రజాస్వామ్యంలో మంచి సమర్ధుడైన మంచి నాయకుల ను ఎన్నుకోవాలంటే తప్పకుండ ఓటెయ్యాలనే నైతిక బాధ్యత వారిలో కలిగేలా చక్కటి స్క్రిప్ట్‌తో డాక్యుమెంటరీలు రూపొందిం చాలన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ మహిళలు, కూలీలు, యువత, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు తదితర అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని చక్కటి వేషధారణతో పల్లెలు, పట్టణాలలోని, రైల్వే స్టేషన్, బస్టాండు తదితర ప్రాంతాలలో షూటింగ్ చేసి డాక్యుమెం టరీలను అందించాలన్నారు. వాటిని యూ ట్యూబ్, పేస్ బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖలోని కళాజాత బృందంతో పాటు గ్రామ, పట్టణ ప్రాంతాలలో ఓటు అవగాహనపై కార్యక్రామాలు ప్రదర్శించే విధంగా చక్కటి కార్యాచరణ ప్రణాళిక అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్, జిల్లా పౌర సంబంధాల అధికారి శాంతికుమార్, కళాకారులు పాల్గొనారు.


కళాకారులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

ఆలయానికి పలువురి విరాళం

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని పోతిరెడ్డిపల్లి వీరాంజనేయ స్వామి దేవస్థానానికి పలువురు విరాళాలు అందజేసినట్లు ఆలయ పూజారి తేజ స్వామి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి తండాకు చెందిన హాలవత్ కవితా కిషన్ పోలీస్ కానిస్టేబుల్ (రిచ్ మైండ్స్ స్కూల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలయ భూదానము నిమిత్తం 25 వేల రూపాయలు, కిష్టాపూర్ గ్రామానికి చెందిన నారాయణ 5 వేల రూపాయలను విరాళముగా అందజేసినట్లు ఆయన తెలిపారు. కాగా పెద్దరామ అమావాస్యను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భక్తుల నిమిత్తం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ నుండి బీఆర్ఎస్‌లోకి పలువురి చేరిక

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని మర్కల్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ సీనియర్ కార్యకర్తలు శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ఎమ్మెల్యే.. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. చేరిన వారిలో గ్రామ సీనియర్ కార్యకర్తలు మోర సర్పా రెడ్డి, గొల్ల ప్రకాష్, దోకురి నవీన్, కుమ్మరి సతీష్, సంజీవులు, దొడ్లే చిన్న సంగం, ఏనుగు రవి, సాకలి సతీష్, నందు, రాజు, సాకలి రమేష్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జెడ్పీ కో ఆప్షన్ మోహినుద్దిన్, కుర్మ సంగం జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చయ్య, సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, రామ్ రెడ్డి, రాజా గౌడ్, స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం


ప్రచారం చేపట్టిన నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అయ్యావారిపల్లి గ్రామంలో ఆరు కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలైన గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, డబుల్ బెడ్ రూమ్, ఇండ్లు అధికార పార్టీ నాయకులు కార్యకర్తలకే పరిమితం అయ్యాయని, అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని, అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలపై మొదటి సంతకం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని, అధికార పార్టీకి ఓటు వేస్తే ప్రతి ఇంట్లో లక్షల రూపాయల అప్పు ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, జిల్లా ఎన్నారై సెల్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మల్లు పల్లి గ్రామ ఎంపీటీసీ సభ్యులు మోహన్ రెడ్డి, జిల్లా రైతు నాయకులు లింగారెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధైరపడకండి.. అండగా ఉంటా

- పలు కుటుంబాలకు పరామర్శించి ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండలంలోని ఆయా గ్రామాల్లోని పలు బాధిత కుటుంబీకులను శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. మండలంలోని సజ్జనపల్లి గ్రామానికి చెందిన పెద్దోళ్ళు అంజయ్య రోడ్డు ప్రమాదంలో చేతి విరగడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన బక్క సాయిలు రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో ఆయనను పరామర్శించారు. పార్టీ సీనియర్ కార్యకర్త వెంకా గౌడ్ తల్లి లచ్చవ్వ మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన మతమాల పోచయ్య గుండెపోటుతో మృతి చెందారు. మృతుని భార్య కేశవ్వను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన మార్గం పోచయ్య గుండె సర్జరీ కావడంతో ఆయనను పరామర్శించారు. మద్దెల కుమార్ అమ్మ మృతి చెందడంతో ఆ కుటు ంబాన్ని పరామర్శించారు. వీరితో పాటు పలు కుటుంబాలను పరామర్శించారు. అండగా ఉంటానని అధైర్య పడవద్దని వారి కుటుం బాలకు సూచించారు. ఎమ్మెల్యే వెంట వెంట సర్పంచ్ అనిల్ రెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, ఎంపీటీసీ ఇందిరా సాయికిరణ్, సర్పంచులు తదితరులున్నారు.


బాధిత కుటుంబీకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం


ప్రచారం చేపట్టిన నాయకులు

నవతెలంగాణ-మాచారెడ్డి

మాచారెడ్డి మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని శనివారం ప్రారంభించింది. ఈ సందర్భంగా ఏఐసీసీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి సిద్ధరాములు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని నల్ల మడుగు పెద్ద తండాకు చెందిన రాథోడ్ మోహన్‌కు చెందిన ఆవు శనివారం ఉదయం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు నల్ల మడుగు పెద్ద తండ సర్పంచ్ రవీందర్ నాయక్ తెలిపారు. రోజువారీగా తాండకు చెందిన రాథోడ్ మోహన్ మేత కోసం పశువులను ఉదయం 11 గంటల ప్రాంతంలో వదిలారు. మేతమేసుకుంటూ ఆవు పాఠశాల వెనుక భాగంలో 25 కెవి విద్యుత్తు వైరుకుతాకింది. దీంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. ఈ విషయం కుటుంబ సభ్యులకు, విద్యుత్ అధికారులకు తండా వాసులు సమాచారం అందజేశారు. ఆవు మేసుకుంటూ విద్యుత్ వైరు వద్దకు వెళ్లడంతో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబీకులు కోరుతున్నారు.


మృత్యువాత పడ్డ ఆవు

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ

నవతెలంగాణ-భిక్కనూర్

జిల్లా ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సింధు శర్మను భిక్కనూర్ ఎస్సై సాయి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణమే స్పందించాలని ఆమె తెలిపారు.



ఎక్సైజ్ పోలీసుల విస్తృత తనిఖీలు


వాహనంను తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

నవతెలంగాణ-బోధన్

ఎన్నికల నియామవళి బందోబస్తును భాగంగా సాలూర మండల అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్ శాఖ పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. శనివారం ఎక్సైజ్ సిఐ బాలకిషన్ చెక్‌పోస్టు వద్ద మహారాష్ట్ర నుంచి వచ్చె ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల వేళ మహారాష్ట్ర నుంచి నిషేధిత దేశీదారు మద్యం తెలంగాణాలో రాకుండా పకడ్బందీగా తనిఖీలు చేపడుతున్నారు. ఈ తనిఖీల సందర్భంగా చెక్ పోస్టు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు వదిలేసిన మహారాష్ట్ర మద్యం బాటిళ్లను సీఐ స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది సురేష్ సింగ్,అబ్బయ్య పాల్గొన్నారు.

జానకంపేట్ ఆలయంలో పూజలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట్ శివారులో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం అమావాస్యను పురస్కరించుకొని దూర ప్రాంతాల నుండి భక్తులు కుటుంబ సభ్యులతో తరలివచ్చారు. కోనేరు వద్ద భక్తులు స్నానాల ఆచరించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో వేణు, జూనియర్ అసిస్టెంట్ రఘు, వేద పండితులు పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన ఏసీపీ..

జానకంపేట్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని బోధన్ ఎసిపి కిరణ్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బోధన్ రూరల్ సిఐ శ్రీనివాసరాజు, ఎడపల్లి ఎస్సై భూపల్లీ విక్రమ్ తదితరులున్నారు.

తప్పులను సరిచేసుకోవాలి

- డీఆర్డీఏ పీడీ చందర్ నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో తప్పులు చోటుచేసుకోకుండా చూడాలని, పనిలేనివారికి ఉపాధి పనులు కల్పించాలని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకోవాలని డీఆర్డీఏ పీడీ చందర్ నాయక్ అన్నారు. శనివారం ఇందల్‌వాయి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ అడిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిడి చందర్ నాయక్ పాల్గొని సామాజిక తనిఖీ అనంతరం గ్రామ సభలో మాట్లాడారు. గతేడాది మార్చి నుండి ఈ యేడాది మార్చి వరకు చేసిన పనులకు గాను ఆడిట్ రిపోర్ట్‌ను అధికారుల ముందు ప్రవేశపెట్టారు. కొన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేసినా కొందరికి డబ్బులు రాలేదని, హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు రికార్డుల ప్రకారం లేవని, చేసిన పనులకు కొలతల్లో హెచ్చుతగ్గులు స్పష్టంగా ఉన్నట్టు సామాజిక తనిఖీ అధికారులు గుర్తించారు. అనంతరం డీఆర్డీఏ పీడీ చందర్ నాయక్ పలువురికి మందలించి, మరికొందరికి జరిమానాలు విధించారు. పనుల్లో ఎలాంటి అవీనితి చోటుచేసుకున్న వారిని గుర్తించి డబ్బులను రికవరీ చేస్తామన్నారు. ఉపాధిహామీ పనులు నియమ నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. సామాజిక ఆడిట్ పూర్తయిన వెంటనే విజిలెన్స్ అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరగానే రికవరీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాములు నాయక్, ఎంపిఓ రాజ్ కాంత్ రావు, ఎపిఓ పోశెట్టి, టిఎ రాము, మోతిరం, విజిలెన్స్ అధికారి నారాయణ తదితరులున్నారు.


మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ చందర్ నాయక్

ప్రజల ప్రాణాలు గాలికొదిలేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-ఆర్మూర్



ప్రజల ప్రాణాలను గాలికొదిలేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆరేపల్లి సాయిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ పేద ప్రజల మీద లేకుండాపోయిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీజనల్ వ్యాధులతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతుంటే ప్రజారోగ్యం పట్ల సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు ఏకాగ్రత లేని అధికారులు, కేసీఆర్ ప్రభుత్వం ముందస్తు ఎన్నికలు అంటూ హడావిడి చేయడం ఎవరిని ఉద్ధరించడానికని ప్రశ్నించారు. ఎన్నో త్యాగాలతో ఎందరో బలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమంలో ఎందరో ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రాణాలు అరచేతుల్లో పట్టుకుని ప్రైవేట్ హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నారని, దీన్ని అదునుగా భావించిన మెడికల్ మాఫియా కోరలు చాస్తుంటే కేసీఆర్ మాత్రం ముందస్తు ఎన్నికలు అంటున్నారని మండిపడ్డారు.

నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

- చనిపోయిన నిరుద్యోగి ప్రవళిక కుటుంబాన్ని ఆదుకోవాలి
- పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని, హైదరాబాద్‌లో చనిపోయిన నిరుద్యోగి ప్రవళిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నగరంలో నిరుద్యోగులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా ప్రవళిక గ్రూప్-2కి ప్రిపేర్ అవుతుందని, ప్రభుత్వ అసమర్థత వలన, టిఎస్పిఎస్సి బోర్డు నిర్లక్ష్యం వలన పోటీ పరీక్షలు వాయిదా పడుతూ వస్తున్నాయని, లక్షలు వెచ్చించి లక్షలాదిమంది కోచింగ్‌లు తీసుకుంటున్నారని, రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఉద్యోగాల భర్తీ విషయంలో మనస్థాపం చెంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఉద్యోగాలు భర్తీ చేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని, టీఎస్పీఎస్ బోర్డును వెంటనే ప్రక్షాళన చేయాలని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కెసిఆర్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు రమేష్, రాకేష్, చందు, వంశీ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి

బ్యాట్మెంటన్ క్రీడా పోటీల తెలంగాణ జట్టుకు జిల్లా క్రీడాకారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా జట్టు నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసినట్టు బాల్ బ్యాడ్మింటన్ సంఘం నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ శనివారం తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదీ నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు ఆర్మూర్ ఆల్ ఫోర్స్ నరేంద్ర హైస్కూల్‌లో నిర్వహించిన 42వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీల్లో నిజామాబాద్ జిల్లా బాలురు జట్టు ప్రథమ స్థానంలో నిలువగా, బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. అందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను తెలంగాణ జట్టుకు ఎంపిక చేసినట్టు వివరించారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బిలాయిలో జరిగే 42వ జాతీయస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ బాలుర, బాలికల క్రీడా పోటీలకు తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఎంపిక కావటం పట్ల బాల్ బ్యాడ్మింటన్ సంఘం జిల్లా అధ్యక్షులు మానస గణేష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, సలహాదారులు ఎన్వి హనుమంత్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విద్యాసాగర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కిషన్, కిషోర్, రంజిత్ సింగ్, రాజ్ కుమార్, నరసయ్య, కోశాధికారి రాజేశ్వర్, కృష్ణమూర్తి, సంఘం సభ్యులు సురేందర్, నాగేష్ వినోద్, సంజీవ్ సురేష్, శ్రుపాన్, సాయిబాబా, మాధురి, భాగ్యశ్రీ, స్వప్న, భాగ్య అభినందించారు.


బాల్ బ్యాడ్మింటన్ తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఎమ్మెస్ రమేష్ కుమార్ పంచాయతీ సిబ్బందికి దుస్తులను శనివారం అందజేశారు. దసరా పండుగను పురస్కరించుకొని కార్మికులందరికీ పండుగ కానుకగా దుస్తులను అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అన్నం గంగామణి, పాలకవర్గ సభ్యులు సగ్గు వెంకటి, గంగారెడ్డి, రంజిత్ కుమార్, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల వాయిదా వలన అభ్యర్థులలో నిరాశ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పరీక్షల రద్దుకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి పరీక్ష రాసిన అభ్యర్థులకు 3లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉపాధ్యాయ నియామక పరీక్ష డీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు వాయిదా, ఇతర పోటీ పరీక్షల వాయిదాతో గత పది సంవత్సరాలుగా చదువుకే పరిమితమైన నిరుద్యోగ అభ్యర్థులలో నిరాశ నిస్పృహలు మొదలయ్యాయని, దానివల్లనే అక్కడక్కడ నిరుద్యోగుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. దీనికి కారణమైన టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేసి, టీఎస్పీఎస్సీ బోర్డ్ చైర్మన్, సభ్యులను నూతనంగా నియమించి అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు. టిఎస్పిఎస్సి చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్త సభ్యులను నియమించాలని, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని, ఖాళీగా ఉన్న 25వేల డీఎస్సీ నియామకాలను చేపట్టి, పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి, పరీక్షలు రాసిన అభ్యర్థులకు మూడు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బి.రఘురాం, అనిల్, కె.గంగాధర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

సత్తాచాటిన క్రీడాకారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

హైదరాబాద్ రీజినల్ లెవెల్ (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) ఎంఎల్‌బీ (బేస్ బాల్) కప్ పోటీలలో తెలంగాణ (స్ట్రైకర్స్) జట్టులో డిచ్‌పల్లి మండలంలోని మిట్టపల్లి క్రీడాకారులు కె.కిషోర్, ఈ.శ్రీకాంత్ పాల్గొని జట్టు విజయానికి కృషిచేశారు. ఇందుకు గానూ ఎంఎల్‌బి కప్ ఇండియా ఇంచార్జీ డేవిడ్ (అమెరికా) చేతుల మీదుగా ట్రోఫీని అందుకున్నారు. లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయ ఎంఎల్బి కప్ పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు మర్కంటి గంగా మోహన్, ఉపాధ్యాయ బృందం రాఘవేందర్ రావు, రాజశేఖర్, పోశెట్టి, బాల్ రాజ్, నిరంజన్, శ్రీధర్ పాఠశాల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.


విజయం సాధించిన క్రీడాకారులు

త్రివేణి సంగమం వద్ద అన్నదానం

నవతెలంగాణ-రెంజల్

మండలం లోని కంద కుర్తి గోదావరి త్రివేణి సంగమం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని సీతారాం త్యాగి మహారాజ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పెత్తర అమావాస్య శనివారం రావడంతో శనేశ్వర ఆలయంలో యజ్ఞం నిర్వహించారు. అనంతరం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో స్వామీజీ సోదరుడు పరమేశ్వర్ దాస్‌జి, నిర్వాహకులు బి.రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గుండారంలో బీఆర్ఎస్ కార్యకర్తల దిశ నిర్దేశ కార్యక్రమం


కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ అభివృద్ధి ప్రదాత బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశానుసారం జిల్లా యువ నాయకులు, ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో మండలంలోని గుండారం గ్రామంలోని రెడ్డి సంఘం భవనంలో కార్యకర్తల దిశ నిర్దేశం కార్యక్రమం శనివారం నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ బోధన్ నియోజకవర్గ ఇంచార్జిగా చంద్రయ్య



నవతెలంగాణ-బోధన్

టీఎమ్మార్పీఎస్ బోధన్ నియోజకవర్గ ఇంచార్జిగా శ్రీనివాసనగర్‌కు చెందిన డప్పుల చంద్రయ్యను నియమించారు. ఈ నెల 5న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర సమావేశంలో జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, డప్పుల చంద్రయ్యను నియమించినట్లు ఆయన తెలిపారు. తనను బోధన్ నియోజకవర్గ ఇంచార్జిగా నియమించిన పెద్దలకు డప్పుల చంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఊట్‌పల్లిలో పర్యటించిన నాయకులు


గ్రామాలలో పర్యటించిన బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రకాశ్ రెడ్డి

నవతెలంగాణ-బోధన్

మండలంలోని ఊట్‌పల్లి, రాజీవ్‌నగర్ తాండ గ్రామాలలో శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి పర్యటించారు. స్థానిక హొటల్లో గ్రామస్థులతో చాయి పే చర్చ నిర్వహించి అక్కడ ఉన్న సమస్యల గురించి చర్చించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరించారు. ఆయన వెంట బోధన్ మండల అధ్యక్షులు మనోహర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సాయి రెడ్డి, పోశెట్టి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అక్రమ హద్దురాళ్లు తొలగింపు


రాళ్లను తొలగిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 1375, 1376లో గల క్రీడా ప్రాంగణం స్థలం వద్ద అనుమతి లేకుండా అక్రమంగా వెలిసిన హద్దు రాళ్లను శనివారం గ్రామ పంచాయతీ అధికారులు పర్యవేక్షించి సిబ్బంది ద్వారా తొలగించారు. అప్పటి తహసీల్దార్ వినోద్ సర్వేనెంబర్ 1375, 1376లో గల భూమిని సర్వే నిర్వహించి ప్రభుత్వ స్థలమని గుర్తించారని ఆ స్థలాన్ని క్రీడా ప్రాంగణానికి కేటాయించారని పంచాయతీ అధికారులు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉన్నత అధికారులకు తెలియజేసి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని గ్రామ పంచాయతీ అధికారులు హెచ్చరించారు.

కమ్మర్‌పల్లిలో ఆర్మీ జవాన్లకు సన్మానం


ఆర్మీ జవాన్లను సన్మానించిన చత్రపతి సేన నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రం నుండి గతంలో ఎంపికైన ముగ్గురు ఆర్మీ జవాన్లను చత్రపతి సేన ఆధ్వర్యంలో సన్మానించారు. శనివారం స్థానిక జంబి హనుమాన్ దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం అనంతరం ఆర్మీ జవాన్లను సన్మానించారు. గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్లు పోల్కం తరుణ్, రిత్విక్, ఎయిర్ ఫోర్సులో జవాన్ హర్షిత్‌ను చత్రపతి సేన సభ్యులు కాషాయ కండువాలతో ఘనంగా సత్కరించారు. దేశానికి ఆర్మీ ఎయిర్ ఫోర్స్ జవాన్లు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. విధి నిర్వహణలో దేశానికి ఉత్తమ సేవలు అందించడం ద్వారా గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భోగ రామస్వామి, చింత హనుమంతు, ఫలహారం యాదగిరి, రమణయ్య గుప్తా, శంకర్ గుప్తా, నరేందర్ గుప్తా, పసుపుల చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన చిప్పల ప్రతాప్ ఇంటి నిర్మాణం కోసం స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొమ్ముల రవీందర్ ఆర్థిక సహాయం అందజేశారు. భారీ వర్షం వలన చిప్పల ప్రతాప్ పెంకుటిల్లు కూలిపోయింది. బాధితుడు చిప్పల ప్రతాప్ కూలిపోయిన ఇంటిని బాగు చేసుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు కొమ్ముల రవీందర్ ముందుకు వచ్చారు. అందులో భాగంగా శనివారం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఇంటి నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కొమ్ముల రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పి రెడ్డి శ్రీనివాస్, నాయకులు చింతకుంట శ్రీనివాస్, బోనగిరి లక్ష్మణ్, అవారి సత్యం, నల్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకంపై అవగాహన


అవగాహన సదస్సులో పాల్గొన్న చేతివృత్తిదారులు

నవతెలంగాణ-రెంజల్

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విశ్వకర్మ పథకంలో 18 కులాలకు సంబంధించిన వారు దరఖాస్తులు ఎలా చేసుకోవాలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. శనివారం కందకుర్తి గ్రామంలో నిర్వహించిన చేతివృత్తుల కులాల వారు ఈ పథకము ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అర్హత కలిగిన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నియోజకవర్గ ఇంచార్జ్ క్యాతం యోగేష్, మండల అధ్యక్షులు గోపికృష్ణ, మాజీ మండల అధ్యక్షులు మేక సంతోష్, మండల కార్యదర్శి సంగం శ్రీనివాస్, పార్ద రమేష్, చేతివృత్తుల కులాలవారు పాల్గొన్నారు.

గంగపుత్రులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి


చేప పిల్లలను చెరువులో వదులుతున్న దృశ్యం

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని ఘన్‌పూర్ గ్రామ చెరువులో మత్స్యశాఖ సహకార సంఘం అసిస్టెంట్ కమిషనర్ శంకర్ రాథోడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత చేప పిల్లలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం సభ్యులు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తూ పేద బోయి కుటుంబాలకు అండగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మత్స్యకారులను ఆదుకుంటున్న కెసిఆర్‌కు, పోచారం శ్రీనివాస్‌రెడ్డికి, డిసిసిబి చైర్మన్ భాస్కర్‌రెడ్డికి గంగపుత్ర కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సాయిలు, అశోక్, సెక్రెటరీ వనజలత, ఫీల్డ్ ఆఫీసర్ జానకి, రాములు, అధ్యక్షులు తోకల లాలాబోయి, ప్రధాన కార్యదర్శి కొల్లూరి లాలాబాయి, ఉపాధ్యక్షులు లింగ బోయి, పవన్, రాములు, సాయిలు, నారాయణ, శేఖర్, వీరేశం, గంగారం గంగపుత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో గడపగడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలోని 32వ వార్డులోని కాంగ్రెస్ నాయకులు జలాల్ బుఖారి దర్గా వద్ద ప్రార్థనలు చేసి ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను ప్రతి ఒక్కరికి వివరించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్, కౌన్సిలర్, హనుమంతరావు, దాము, బడు, అన్న, ఎస్టి సెల్ ప్రెసిడెంట్ సాయికృష్ణ, మైనార్టీ ప్రెసిడెంట్ కలీం, ఆదినారాయణ, హర్షద్, గంగన్న, దీన్‌దయాల్, జహీర్, ఇనాయత్, ఆమెన్, వాహద్, రిజ్వాన్, సద్దాం, గుంజరి పోశెట్టి, మల్లు, సంతోష్, హైమద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
ఆదివారం | అక్టోబర్ 15, 2023 | www.navatelangana.com

ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

- ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం పున:ప్రారంభం
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య




నవతెలంగాణ-గాంధారి

ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్.ఐ ప్రేమ్‌దాస్ వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఫిరాయి కష్ణ గాంధారి గ్రామానికి చెందిన వ్యక్తి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది శనివారం మధ్యాహ్నం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి బలవంతరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మద్యం.. ఎనీ టైం లభ్యం

- మద్యం అమ్మేందుకు కాదేదీ అనర్హం..
- కిరాణా దుకాణం మొదలు..
  ఇళ్లు, టీ హోటల్, దాబాలల్లో
  యథేచ్ఛగా విక్రయాలు
- కట్టడి చేయకుంటే ఎన్నికల్లో ఏరులై పారుడే



నవతెలంగాణ-డిచ్‌పల్లి

మద్యం అమ్మేందుకు కాదేదీ అనర్హం అంటూ.. ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు మద్యం విక్రయాలు యథేచ్ఛగా జోరుగా సాగుతున్నాయి. వైన్ షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల తెరిచి ఉంటున్నా.. కిరాణా షాపులు, చాయ్ దుకాణాలు, హోటళు.., ఇండ్లల్లో, దాబాలల్లో మద్యం ఎప్పుడు పడితే అప్పుడు లభ్యమవుతుంది. 24/7 విక్రయాలు కొనసాగుతుండటంతో అసాంఘీక కార్యకలాపాలకు, ఇతరాత్ర నేరాలకు కారణమవుతున్నాయి. ఇంత జరుగుతున్నా.. ఎక్సైజ్‌శాఖ అధికారులు చోద్యం చూస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కడెక్కడ మద్యం అమ్ముతున్నారో తెలిసినా 'మామూలు'గా తీసుకొని వదిలేస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఎన్నికల సమరం కొనసాగుతున్న నేపథ్యంలో మద్యం ఏరులై పారే అవకాశం ఉంది.

మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. ఒక్కో వైన్స్ పరిధిలో సుమారు 30 నుంచి 40 వరకు గ్రామాల్లో బెల్ట్‌షాపులు కొనసాగుతుండగా.. రోడ్లకు ఆనుకొని ఉన్న టీ దుకాణాల్లో, దాబాల్లో మద్యం ఏరులై పారుతోంది. ఎప్పుడు పడితే అప్పుడు మద్యం లభిస్తుండటంతో మద్యం సేవించే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దీంతో పాటు నేరాలు సైతం అదే స్థాయిలో పెరుగుతున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి..

వైన్స్‌లు బంద్ ఉంటే.. ఫుల్ డిమాండ్..

కాగా కొన్ని ప్రత్యేక రోజులల్లో వైన్స్‌లు బంద్ ఉంటే.. ఆయా రోజుల్లో బెల్ట్‌షాపులతో పాటు పలు చోట్ల విరివిగా మద్యం దొరుకుతుడటం గమనార్హం. ఇటీవల కాలంలో వినాయక నిమజ్జనం, గాంధీ జయతి రోజున వైన్స్‌లు బంద్ ఉండగా.. ఇక్కడ మాత్రం లభ్యం కావడం గమనార్హం. మరింత ఎక్కువ రేటుకు విక్రయించినా.. స్టాకు రెండు గంటల్లో ఖాళీ అయిన పరిస్థితి. ఇవన్ని ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే జరుగుతున్నట్టు భోగట్ట.

ఎన్నికల్లో.. ఏరులైపారనున్న మద్యం

ప్రస్తుతం ఎన్నికల సీజన్ ప్రారంభం కావడంతో బెల్ట్‌షాపులతో పాటు మద్యం విక్రయించే వారికి ఫుల్లు డిమాండ్ నెలకొంది. రాజకీయ నాయకుల అండదండతో పాటు.. అధికారుల సహకారంతో మద్యం ఏరులై పారడం ఖాయంగా కనిపిస్తుంది. ఆయా షాపుల్లో అక్రమంగా విక్రయించడంతో పాటు ఎల్లప్పుడూ మద్యం అందుబాటులో ఉంటుండటం గమనార్హం.

ఒక వైన్స్ పరిదిలోకి వచ్చే గ్రామం వారు అదే వైన్స్‌లో మద్యం కొనుగోలు చేయాలి. ఒకవేళ వేరే చోటు నుండి మద్యం తీసుకొచ్చి విక్రయిస్తున్నట్టు సమాచారం వస్తే.. వెంటనే ఎక్సేజ్ దాడులు జరుగుతున్నట్టు భోగట్ట. ఒక్కో బాటిల్‌కు రూ.30 నుంచి 100 వరకు అదనంగా వసూలు చేస్తూ మందుబాబులకు జేబులకు కల్లెం వేస్తూ.. యథేచ్ఛగా మద్యం తాగేలా అందుబాటులో ఉంచుతున్నారని.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు, మహిళలు కోరుతున్నారు.



తాగిన మైకంలో వ్యక్తి

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-భైంసా

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సేవాలాల్ మహారాజ్ బోధనలకు అనుగుణంగా నడుచుకోవాలని గంగేశ్వర్ మహారాజ్ అన్నారు. శనివారం బంజారాల గురువు సేవాలాల్ దిండి పాదయాత్ర కు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పటేల్ స్వాగతం పలికారు. పాదయాత్ర కుభీర్ మండలంలోని మర్లగొండ గాలిసింగ్ తండా నుంచి బాసర అమ్మవారి క్షేత్రం వరకు కొనసాగనుందని అన్నారు. మార్గం మధ్యలో భైంసాలోని ఎస్-ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో విడిది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ బోధనలకు అనుగుణంగా నడుచుకోవాలని గంగేశ్వర్ మహారాజ్ సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, పెద్దలు సూచించిన మార్గంలో నడవాలన్నారు. భక్తితోనే ఐక్యత భావం పెంపొందుతుందన్నారు. భక్తులకు పవార్ రామారావు పటేల్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ బి.గంగాధర్, నాయకులు వెంగల్‌రావ్, హస్గుల్ సర్పంచ్ ప్రకాష్ పటేల్, మాజీ సర్పంచ్ చక్రధర్ పటేల్, నాయకులు సతీష్‌రెడ్డి, కోర్వ శ్రీకాంత్ ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఉచిత వైద్యం

నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబామైన గుగ్గిల్ల సరస్వతి గత ఆరు నెలలుగా ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతుంది. వివిధ హాస్పిటల్లో పరీక్షలు చేయగా ప్రయివేట్ కార్పొరేట్ హాస్పిటల్ చికిత్స చేసుకోవాలని డాక్టర్లు తెలపడంతో చేతిలో డబ్బులు లేకపోవడంతో ఇంట్లోనే ఉండిపోయింది. శనివారం మండల ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ వన్నెల అశోక్ బాధిత రోగి ఇంటికి వెళ్లి రిపొర్ట్స్ చూసి తనవంతుగా రోగిని మంచిర్యాలలోని ఒక కార్పొరేట్ హాస్పిటల్ ఊపిరి తిత్తుల అన్నీ పరీక్షలు నిర్వహించి మందులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వన్నెల అశోక్ మాట్లాడుతూ గత ఏన్నో సంవత్సరాలుగా బోథ్ నియోజక వర్గంలోనీ అన్ని మారుమూల గ్రామాల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు అర్థోపెడిక్ వ్యాధి గ్రస్తులకు సర్జరీలు చేయడం జరిగిందని అన్నారు. గుగ్గిళ్ళ సరస్వతి ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని ట్రస్టు అధ్వర్యంలో అన్ని రకాల పరీక్షలు చేయించడంతోపాటు మందులను అందించడం జరిగిందన్నారు. డాక్టరుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సర్పంచ్ అందుబాటులో ఉండటం లేదంటూ ఆందోళన

- సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

నవతెలంగాణ-ఖానాపూర్

సర్పంచ్ అందుబాటులో ఉండటం లేదంటూ ఖానాపూర్ మండలంలోని దిలావర్‌పూర్ గ్రామపంచాయతీ ప్రజలు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. శనివారం గ్రామస్తులు భూమగౌడ్, శ్రీనివాస్, అశోక్, సాయి, నర్సయ్య, పలువురు కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. వరంగల్‌లో ఉండి ఇక్కడి ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. అందుబాటులో ఉండకుండా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. సర్పంచ్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామసభలు నిర్వహించకుండా గృహలక్ష్మి లబ్దిదారులను ఇష్టారాజ్యంగా ఎంపిక చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం గ్రామంలో వీధి దీపాలు కూడా సరిగా లేని పరిస్థితి నెలకొందన్నారు. ఓవైపు సర్పంచ్ స్థానికంగా ఉండకపోగా మరోవైపు పంచాయతీ కార్యదర్శిని సైతం ఇన్‌చార్జిగా నియమించారన్నారు. దీంతో గ్రామంలో ఏ సమస్య వచ్చినా గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి కేవలం మల్టీపర్పస్ వర్కర్లకు మాత్రమే చెప్పుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. దళితబంధు లబ్ధిదారుల ఎంపికలో సైతం సర్పంచ్ ఇస్టారాజ్యంగా వ్యవహరించారన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల పనులలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. స్థానికంగా ఉండని, సమస్యలు పట్టించుకోని, సర్పంచ్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కేంద్రంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

నగదు రహిత లావాదేవీలే మేలు

- ఎన్నికల వేళ ధన ప్రవాహానికి
  అడ్డుకట్ట వేయొచ్చు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నరేంద్రమోడీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తున్నామని.. అందులో భాగంగానే నగదు రహిత లావాదేవీల జరిగేలా ప్రత్యేక కృషి చేస్తున్నామని చెప్పింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కూరగాయలు, పండ్ల దుకాణాలు, చిరువ్యాపారస్తులు కూడా ఫోన్‌పే, గూగుల్ పే వాడుతున్నారు. ఈ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేగా నిలబడే అభ్యర్థులు సైతం నగదు రహిత లావాదేవీలు వాడితే లెక్క పక్కాగా ఉంటుందని.. ఇష్టారీతినా ధన ప్రవాహానికి అడ్డుకట్ట వేయొచ్చనేది వాదనలు బలంగా వినబడుతున్నాయి.



ప్రస్తుతం ఎన్నికల కాలం ఆరంభమైంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలబడే ప్రతి ఒక్క అభ్యర్థి, చేసిన ఖర్చులు లేక్కపత్రాలన్నీ, ఎన్నికలు అయిపోయిన తర్వాత చేసి లెక్కలు చూపించడం కంటే ఆన్లైన్ డబ్బు చెల్లింపులతో, ఎన్నికల బరిలో నిలబడిన అభ్యర్థులకు ఎన్నికల కమిషన్‌కు సులభం అవుతుంది. త్వరగా లెక్క తేలిపోతుంది. ముందుగా ప్రజాప్రతినిధులు ఆన్లైన్ డబ్బు చెల్లింపులు అనుసరిస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వాలు ప్రజలకు ఆన్లైన్ లావాదేవీలు అలవాటు చేసినప్పుడు ఈ ఎన్నికల వేళ సైతం అభ్యర్థులు ప్రతిఖర్చునూ.. నగదు రహిత లావాదేవీల్లో చేస్తే సరైన లెక్కా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నేటికీ కూరగాయలు, పండ్ల దుకాణాలు, వ్యాపారస్తులు చిల్లర దుకాణదారులు ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే వాడుతున్నప్పటికీ, హెూల్సేల్, పెద్ద దుకాణాలు, పెద్ద పెద్ద వ్యాపారాలు చేసే దుస్తుల షాపులు, రెస్టారెంట్లు, 3 స్టార్, 5 స్టార్ హెూటల్‌లో ఆన్‌లైన్ చెల్లింపులను ప్రోత్సహిస్తున్నారు. అటువంటిది ఇప్పుడు ప్రజాప్రతినిధులు, ఎన్నికల సంఘం వారికి ప్రతి చోట ఆన్లైన్ పేమెంట్ చేయడం మార్గదర్శకంగా నిలుస్తారని ప్రజలు అంటున్నారు.

కల మారుతున్న పద్మాజివాడి చౌరస్తా

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి చౌరస్తా కల మారుతున్నది. గతంలో 44వ జాతీయ రహదారికి ఇరువైపులా ఆరువరుసల రోడ్డు ఉండేది. ప్రతి రోజు ప్రయాణికులతో కళకళలాడేది. ప్రస్తుతం ఫ్లై ఓవర్ ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు. ఫ్లై ఓవర్ పైన ఆరు వరుసల రోడ్డు నిర్మిస్తున్నారు. ఫ్లై ఓవర్‌కు ఇరువైపులా నాలుగు వరసలా రోడ్డు నిర్మిస్తున్నారు. దీని వలన చిరు వ్యాపారుల జీవన విధానం పరిస్థితి క్షీణిస్తోందని ఆందోళన చెందుతున్నారు. ఫ్లైఓవర్ నిర్మాణంతో చిరువ్యాపారులు అక్కడ విక్రయాలు చేపట్టేందుకు వీలులేకుండా పోయింది. దీంతో వారు బతుకు అగమ్యగోచారంగా మారింది. చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



పద్మాజివాడీ చౌరస్తా

ఫ్లెక్సీల ముద్రణకు ముందస్తు అనుమతి తప్పనిసరి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్
- ఫ్లెక్సీ, ప్రిటింగ్ ప్రెస్ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రచార సామగ్రి, ఫ్లెక్సీల ముద్రణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లెక్సీ, ప్రిటింగ్ ప్రెస్ ప్రతినిధులతో ఆయన వేరువేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతిలేని ప్రచార సామాగ్రి, ఫ్లెక్సీలను ప్రచురిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ప్రింటింగ్ చేయించే కరపత్రాలు, గోడప్రతులు, ఫ్లెక్సీలు, ఇతర ప్రచార సామాగ్రికి జిల్లా ఎన్నికల అధికారి అనుమతి పొందాలని, అనుమతి లేకుండా ముద్రిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రచురణాలపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

ఎన్నికల ప్రచార వాహనాలకు అనుమతి తప్పనిసరి...

రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్విహించేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అన్నారు. ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే వాహనాలకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని అన్నారు. దేవాలయాలు, చార్జీలు, మసీదులు, ఇతర ప్రార్ధన ప్రదేశాలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం నిషేధమని, నిబంధనలు అతిక్రమిస్తే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల ప్రచారం కొరకు గోడలపై రాతలు, పోస్టర్లు, బ్యానర్లు వంటి వాటికీ, సభలు, సమావేశాలు, వాహన ర్యాలీలకు సంబంధిత రిటర్నింగ్ అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. అలాగే దినపత్రికలు, వివిధ న్యూస్ ఛానల్స్, సోషల్ మీడియాలో ప్రకటనలకై మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ ద్వారా అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపయోగించే వివిధ వస్తువులు, సామాగ్రికి రేట్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి నిర్ణయించారు. సమావేశాలలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, ఫ్లెక్సీ, ప్రిటింగ్ ప్రెస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని బొర్రా గణేష్ కాలనీ చెందిన మేకల రాములు శనివారం చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్సై గణేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందుల కారణంగా మేకల రాములు(45) బాసర చెరువులో దూకినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

నేటి నుంచి బాసర క్షేత్రంలో నవరాత్రి ఉత్సవాలు

- 15 నుంచి అక్టోబర్ 23
  వరకు ఉత్సవాలు
- ఏర్పాట్లు పూర్తి చేసినట్టు
  తెలిపిన ఆలయ ఈఓ

నవతెలంగాణ-బాసర

బాసర సరస్వతిదేవి ఆలయంలో ఈనెల 15 నుంచి అక్టోబర్-23 వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహించే నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ ఈఓ విజయరామరావు శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆలయంలో కొలువైన అమ్మవార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేక, అర్చన, మంగళ వాయిద్య సుప్రభాత సేవలు నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు. ఉదయం 9 గంటలకు ఆలయ సన్నిధిలో విశ్వేశ్వర పూజ, క్షేత్ర పూజ , కలశ స్థాపన ఘటస్థాపనతో ఉత్సవాలను ఆరంభిస్తారు.

ఆలయ సన్నిధిలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఒక్కో రోజు ఒక్కో రూపంతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధానార్చకులు సంజీవ్ పూజారి తెలిపారు. ప్రత్యేకంగా తయారు చేసిన మండపంలో అమ్మవారి రూపాలను ఆలయ అర్చకులు నెలకొల్పుతారని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేస్తున్నట్టు ఈఓ తెలిపారు. అక్టోబర్ 20న అమ్మ వారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం శుభ ముహూర్తాన్ని పురస్కరించుకొని అధిక సంఖ్యలో చిన్నారులకు అక్షర అభ్యాస పూజలు జరిపించడానికి భక్తులు వేలాదిగా తరలివస్తారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సన్నిధిలో ప్రత్యేక దర్శన అక్షరాభ్యాస పూజ, క్యూలైన్ ఏర్పాటు పూర్తి చేసినట్లు ఈఓ తెలిపారు. అక్టోబర్ 20న అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం శుభ ముహూర్తం సందర్భంగా ఆలయం తరపున చిన్నారులకు ఉచితంగా పాలు, బిస్కెట్లు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను దేవాదాయశాఖ తరపున అందించనున్నట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం బయో టాయిలెట్స్, బేబీ ఫీడింగ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

దేవి నవరాత్రులు సందర్భంగా నాందేడ్ బాబాజీ జగదీష్ మహరాజ్ భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ చేయనున్నారని తెలిపారు. గోదావరి నది తీరం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు స్వచ్ఛంద సంస్థ సభ్యులు, పోలీస్ సిబ్బంది భక్తులకు సేవలు అందించనున్నట్టు తెలిపారు. సమావేశంలో ఆలయ ఏఈఓ సుదర్శన్ గౌడ్, సూపరింటెండెంట్ సంజీవ్‌రావు, పీఆర్ఓ విలాస్ పాల్గొన్నారు.

24 గంటలు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని రైతుల ఆందోళన

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని స్థానిక సబ్ స్టేషన్ వద్ద బోథ్ మండల కేంద్రానికి చెందిన రైతులు 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించాలని శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సరైన సమయంలో వర్షాలు పడక పెట్టిన పెట్టుబడికి దిగుబడి రాక ఆందోళన చెందుతున్న రైతులకు ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని చెప్పి కనీసం 12 గంటలకు కూడా సరిగా ఇవ్వడం లేదని డిమాండ్ చేశారు. అలాగే ఇప్పటికైనా అధికారులు 24 గంటల త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు రమేష్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఉద్యమకారుడి రాజీనామా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుడు రామోజీ ఆంజనేయులు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పాల్గొన్న తనను సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న చిన్నచూపు చూశారన్నారు. తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా మానసికక్షోభకు గురిచేశారన్నారు. 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి సంక్షేమ పథకాలు దరిచేరలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సైతం విస్మరించారని ఆరోపించారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణలో ఉద్యమకారులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. అసలైన అర్హులకు సంక్షేమ ఫలాలు దక్కకుండాపోయాయన్నారు. అందుకే బీఆర్ఎస్ వైఖరిని ఖండిస్తూ పార్టీకి రాజీనామా చేస్తున్నానని వెల్లడించారు.

ముత్నూర్‌లో దుర్గాదేవి స్థాపన

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని ముత్నూర్ గ్రామంలో ఆదివారం దుర్గాదేవి స్థాపన చేయనున్నట్టు సర్పంచ్ తుమ్రం భాగుబాయి మారుతి తెలిపారు. ఈ నెల 15 నుంచి 24 వరకు తొమ్మిది రోజుల పాటు దేవి ఉత్సవం ఉంటుందని, ఈ సందర్భంగా చుట్టు పక్క గ్రామాల ప్రజలు ప్రతి రోజు కాలినడకన చేరుకుంటారన్నారు. భక్తులకు ప్రతి రోజు గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు.

రాజా రావణ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈ నెల 24న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ, దళిత, బహుజన ప్రతినిధి అయినటువంటి రాజా రావణ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని ఆదివాసీ హక్కు పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు గోడం గణేష్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో తుడుందెబ్బ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గత పాలకులు రాజా రావణ్ చరిత్రను పూర్తిగా వక్రీకరించారని, ఆయన మనుగడ లేకుండా చేశారని ఆరోపించారు. ఈ నెల 24న స్థానిక కొమురంభీంకాలనీలో నిర్వహించే వర్ధంతి కార్యక్రమాన్ని అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా ఈ వర్ధంతిని జరపాలన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేథావులు, కార్మికులు, కర్షకులు తరలివచ్చి జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత తరుణంలో మెజార్టీ ప్రజలను విచ్ఛినం చేయడానికి, అణచివేయడానికి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. అందరూ చైతన్యవంతం కావాలని, ఈ కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

రోడ్డుకిరువైపులా చెట్లు

● ఆహ్లాదకరమైన వాతావరణం



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కళ్యాపూర్ చౌరస్తా నుంచి బాగేపల్లి వరకు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరగడంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొందని కూనెపల్లి, బాగేపల్లి గ్రామస్తులు పేర్కొంటున్నారు. హరితహారంలో భాగంగా ఈ రెండు గ్రామాల సర్పంచులు ఉపాధి హామీకూలీలచే సంరక్షించగా నేడు రోడ్లకు చెట్లతో కళకళలాడుతున్నాయి. గతంలో జిల్లా అధికారులు సైతం సందర్శించిన సమయంలో కొనియాడారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకోవాలని అధికారులు తెలిపారు.

21న భవానీ ర్యాలీకి రావాలని ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

గత ఎనిమిది సంవత్సరాలుగా నిజామాబాద్ నగరంలో భవానీ మాలధారణ స్వాములను ఒక్కటి చేసే భాగంలో భవాని ర్యాలీ నిర్వహించనున్నామని, అందులో భాగంగా ర్యాలీకి రావాలని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి ఇందూరు భవాని ర్యాలీ సమితి వ్యవస్థాపకులు పబ్బ సాయిప్రసాద్ ఆహ్వాన పత్రికను శనివారం అందజేశారు. అలాగే ఈ సంవత్సరం కూడా 21 శనివారం సాయంత్రం 6 గంటలకు పోచమ్మ గల్లీ పోచమ్మ మందిరం నుండి దేవి రోడ్డు దేవి మందిరం వరకు అమ్మవారి మంచి పుల అలంకరణతో భక్తి శ్రద్ధలతో ర్యాలీ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.



ర్యాలీకి ఆహ్వానిస్తున్న ఇందూర్ నాయకుడు

బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలి

● ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

"లెక్కలేనన్ని సార్లు మీ ఊరికొచ్చా.. మీ ఇంటికొచ్చా. మీకే కష్టమొచ్చినా మీ బిడ్డలా అండగా నిలిచా. మీతో కలిసి బువ్వ తిన్న. మీ కష్ట సుఖాలు విన్న. మీరు మా ఇంటికొస్తే బువ్వ పెట్టా. ఖానాపూర్ కాలరెగిరేసేలా అభివృద్ధి చేశా" అని ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. 'నమస్తే నవనాథపురం' కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఖానాపూర్ గ్రామంలో జీవన్‌రెడ్డి 'ప్రజా ఆశీర్వాద యాత్ర' పేరుతో పెద్దఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామమంతా కలియతిరిగి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జీవన్‌రెడ్డికి ఖానాపూర్ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. స్థానికంగా ప్రజలు తన దృష్టికి తెచ్చిన అనేక సమస్యలను ఆయన అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మీ ఊరిని, మిమ్మల్ని ఏనాడైనా పట్టించుకున్నాయా?. నిరంతరం అభివృద్ధి, సంక్షేమమే నా బాట. కేసీఆర్ నాదైవం, ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు బలం. మళ్లీ నన్ను ఆశీర్వదించండి. కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే అధోగతే" అని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి మోహన్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

జిల్లా స్థాయి క్రీడల్లో రాణించిన కేజీబీవీ విద్యార్థులు



క్రీడల్లో రాణించిన కేజీబీవీ విద్యార్థినిలు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి చెందిన నలుగురు విద్యార్థినులు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ నాగారంలో నిర్వహించిన పోటీలలో 9 పతకాలు సాధించారని శనివారం పాఠశాల ప్రత్యేక అధికారిని జి.భవాని తెలిపారు. అండర్ 14 ఇయర్స్ బాలికల విభాగంలో 60 మీటర్స్ రన్నింగ్, 600 మీటర్స్ రన్నింగ్‌లో ప్రథమ స్థానం గోల్డ్‌మెడల్, ఈ.మైథిలీ 300 మీటర్స్ రన్నింగ్‌లో మూడవ స్థానం బ్రోంజ్ మెడల్, అండర్ 18 బాలికల విభాగంలో నిశిక 100 మీటర్స్ రన్నింగ్‌లో గోల్డ్ మెడల్ ప్రథమస్థానం, 400 మీటర్స్ రన్నింగ్‌లో బ్రోంజ్‌మెడల్ మూడవ స్థానం, 200 మీటర్స్ రన్నింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ ప్రథమస్థానం, వర్షిని లాంగ్‌జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ రెండవ స్థానం, 200 మీటర్స్ రన్నింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ రెండవ స్థానం, షార్ట్‌పుట్ విభాగంలో మూడవ స్థానం బ్రోంజ్ మెడల్, ఆర్.రశ్మిత అండర్ 16 విభాగంలో 200 మీటర్స్ రన్నింగ్ మొదటి స్థానం గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రత్యేక అధికారిని భవానీ తెలిపారు.

మంత్రి వేములను పరామర్శించిన పలువురు ఎమ్మెల్యేలు, ప్రముఖులు



మంత్రిని పరామర్శించిన పలువురు ఎమ్మెల్యేలు, ప్రముఖులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని శనివారం పలువురు ఎమ్మెల్యేలు, ప్రముఖులు పరామర్శించారు. మంత్రి మాతృమూర్తి మంజులమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం వేల్పూర్‌లోని మంత్రి నివాసంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, టూరిజం ఎం.డి మనోహర్, వరంగల్ ఎలెక్ట్రిసిటి డైరెక్టర్ మోహన్ రెడ్డి తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా మంజులమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు. మంత్రి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వేముల తండ్రి దివంగత రైతు నాయకుడు వేముల సురేందర్ రెడ్డితో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ప్రముఖులు గుర్తు చేసుకున్నారు.

బహుదూరపు బాతులు ఆగమనం

● రోడ్లపై కోలాహలం



రైతుల పొలాలలో బాతులను మేపుతున్న దశ్యం

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి ఉమ్మడి మండలాలలో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు తదితర ప్రాంతాల నుంచి బాతుల పెంపకం దారులు వరి కోతలు ప్రారంభం కావడంతో కోటగిరి ఉమ్మడి మండలంలో వరి పొలాలలో కోలాహలం చేస్తున్నాయి. రోడ్లపై తిరుగాడుతూ కనువిందు చేస్తున్నాయి. బాతుల పెంపకపోదారులు ఉదయం నుండి సాయంత్రం వరకు వరి పొలాలలో మేపుతూ సాయంత్రానికి గూటికి చేరుకుంటూ జీవనం సాగిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలతో బాతులను తీసుకువచ్చి వారి జీవనం కొనసాగిస్తున్నారు. కాగా బాతుల పెంపకంలో బాల కార్మికులు ఉండటం కోస మెరుపు.

పేకాట రాయుళ్లపై టాస్క్‌ఫోర్స్ దాడి

● భారీగా నగదు స్వాధీనం



పేకాట రాయుళ్లను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మాణిక్‌బండార్ శివారులోని ఒక ప్రైవేట్ వెంచర్లలో గెస్ట్‌హౌస్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి దాడి నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సీఐలు అజయ్, అంజయ్య ఆధ్వర్యంలో ఈ దాడి నిర్వహించి పదిమంది పేకాట రాయుళ్లను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.6,55,400 స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని మాక్లూర్ పోలీసులకు అప్పజెప్పారు. ఈ మేరకు పోలీసులు పదిమందిపై గేమింగ్ యాక్ట్ నమోదు చేశారు. పట్టుబడిన వారిలో స్థానిక రియల్టర్లు, అధికార పార్టీ లీడర్లు ఉన్నట్టు తెలిసింది.

బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/మోపాల్

నగరంలోని నలంద హైస్కూల్‌లో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ఈ వేడుకలో ఉపాధ్యాయులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు అట్లూరి మురళీకృష్ణ పాల్గొని పండుగ ప్రాధాన్యతను వివరించారు. వివిధ రకాలుగా తయారు చేసిన బతుకమ్మలను పూజించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు నంగునూరి ప్రకాశం, ప్రధాన కార్యదర్శి ఇంగు శ్రీనివాస్, ఇంగు నేహ, ప్రధానోపాధ్యాయిని పి.పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జ్ఞానోదయ పాఠశాలలో బతుకమ్మ..

మోపాల్ : మండలంలోని మంచిప్ప గ్రామంలో గల జ్ఞానోదయ హైస్కూల్‌లో మొదటిరోజు బతుకమ్మ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవ శంకర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

గడపగడపకూ కాంగ్రెస్



ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

గడపగడపకు కాంగ్రెస్‌లో భాగంగా పట్టణంలోని రాజారాంనగర్, హుస్నాబాద్‌లోని 27,27,33,35 వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను వివరిస్తూ వాటి వల్ల కలిగే లబ్ధిని ప్రజలకు వివరించారు. ప్రజలు తమకు ఉండటానికి ఇళ్ళు లేవని, జాగా కూడ లేదని వినయ్‌రెడ్డితో వారి బాధలు చెప్పగా ఆయన రాజరంనగర్ అంటే దివంగత కాంగ్రెస్ నాయకులు ఆర్గుల్ రాజరాం అని ఆయననే ఈ కాలనీని ఏర్పాటు చేసి అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇస్తామని చెప్పారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్‌రెడ్డి నియోజకవర్గంలో ఒక్కరికి కూడ ఇల్లు ఇవ్వలేదని అన్నారు. తాను మాత్రం రాజభవనాలు కట్టుకున్నాడని విమర్శించారు. పట్టణ నడి బొడ్డున 50 కోట్ల విలువైన షాపింగ్‌మాల్ కట్టుకున్నాడని, ఆయనను చిత్తుగా ఓడించాలని అన్నారు. పదేళ్లుగా దోచుకున్న డబ్బుతో ప్రజల్ని మభ్యపెట్టి మరోసారి గెలవాలని చూస్తున్నాడని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో నాయకులు, ప్రచార కమిటీ సభ్యులు కోల వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, నాయకులు మీర్ మాజీద్, విట్టం జీవన్, మహమూద్ అలీ, రెగుల సత్యనారాయణ, అజ్జు, మందుల పోశెట్టి, జిమ్మి రవి, ఫాయామ్, బట్టు శంకర్, కర్ణం గంగాధర్, మీసాల రవి, హబీబ్, బాల కిషన్, మురళి, బారి, భూపేందర్, వసిమ్, అలీమ్, బండ ప్రసాద్, పింజ అభినవ్, గోగికర్ శ్రీనివాస్, విజయ్, అఖిల్, గౌస్, సాజీద్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మ, న్యాయమార్గాన్ని అనుసరిస్తే శాంతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని హసకొత్తూర్‌లో శనివారం బుద్ధ ధమ్మా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీహార్ బుద్ధగాయా నుండి ఆలిండియా బుద్ధ సొసైటీ సంఘం సభ్యులు, విపశ్యన అధ్యాపకులు బంతే సత్యబోధి, నాగపూర్ బంతే బుద్ధరతన్ మార్గదర్శకులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బంతే సత్యబోధి మాట్లాడుతూ బుద్ధుడి బోధనలు దేవుడికి, ఆత్మకు పూజలు కర్మకాండలకు సంబంధించినవి కావన్నారు. మరణానంతరం జీవితానికి సంబంధించినవి కూడా కావన్నారు. బౌద్ధానికి కేంద్ర బిందువు మనిషి, మనిషికి మనిషికి మధ్య ఉండాల్సిన సంబంధాన్ని గురించి చెప్పేదే బౌద్ధం అన్నారు. దుఃఖాన్ని గుర్తించడం దాన్ని తొలగించే మార్గాన్ని చూపడమే బౌద్ధధర్మ లక్షణమని పేర్కొన్నారు. మనుషులు పేదరికం కష్ట దుఃఖాలతో సతమతమౌతు జీవిస్తున్నారని, వాటినుంచి బయట పడాలంటే ధర్మమార్గాన్ని, న్యాయమార్గాన్ని అనుసరించాలని ఆనాడే బుద్ధ భగవానుడు చెప్పడని వివరించారు. విపశ్యన అనేది ధ్యానములో అంతర్ముఖుడై మనసులో వికారాలను తొలగించుకొని, మనిషి దుఃఖ నివృత్తి తెలుసుకో గలుగుతాడన్నారు. విపశ్యన మంచి భావంతో సంకల్పంతో శీల సమాధిలను అభ్యాసం చేసిన వారికీ ప్రజ్ఞ లభించడానికి విపశ్యన తంత్రం సాయపడుతుందని తెలిపారు. తనను తాను జయించిన వారిని ప్రపంచంలో ఎవరు జయించలేరన్నారు. ఎలాంటి మత పరమైనా బోధనలతో సంబంధం లేకుండా మానసిక సంయమనాన్ని, ప్రేమను బుద్ధుడు బోధించాడని చెప్పారు. ఈ సందర్భంగా మార్గదర్శకులు తమ వెంట తెచ్చిన బుద్ధ విగ్రహాలు, బోధివృక్షం ఆకులు, బోధి కర్రలు అంబేద్కరైట్ కార్యకర్తలకు బహుకరించారు. స్థానికులు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.



బుద్ధ ధమ్మా శిక్షణ తరగతులలో పాల్గొన్న బుద్ధ సొసైటీ సంఘం సభ్యులు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి తండా గ్రామానికి చెందిన బాదావత్ ధర్మ (67) అనే వ్యక్తి లారీ ఢీకొని అక్కడికక్కడే మృతిచెందినట్టు ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మ తన ద్విచక్ర వాహనంపై శుక్రవారం రాత్రి డిచ్‌పల్లి వైపు నుంచి ఇందల్‌వాయి తండా స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలోని బీబీపూర్ గ్రామ సమీపంలోని జాతీయ రహదారి 44 భారత్ పెట్రోల్ పంప్ వద్ద రోడ్డుపై అడ్డంగా నిర్లక్ష్యంగా ఆపి ఉన్న లారీని ఢీకొట్టడంతో ధర్మ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని రెండవ కుమారుడు బాదావత్ వెంకట్ రామ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర మార్చురీకి తరలించారు.



మృతి చెందిన బాదావత్ ధర్మ

అర్థశాస్త్ర అధ్యాపకునికి హెచ్‌సీయూ డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని అర్థశాస్త్ర విభాగంలో పాఠ్య ప్రణాళికా సంఘం అధ్యక్షులు ఈ.సంపత్‌కు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ శుక్రవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో డాక్టరేట్ ప్రదానం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 23వ వార్షిక స్నాతకోత్సవంలో డాక్టర్ టి.సంపత్‌కు వైస్ ఛాన్సలర్ ఎల్.నరసింహరెడ్డి, ప్రొఫెసర్ బి.జగదీశ్వరరావురావు చేతుల మీదుగా పీహెచ్‌డీ డిగ్రీ పట్టాను అందుకున్నారు. ఈ స్నాతకోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ్ సై సౌందర్య రాజన్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ న్యూఢిల్లీ చైర్మన్ ప్రొఫెసర్ మామిడాల జగదీశ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డాక్టర్ సంపత్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ దేబాసిష్ పర్యవేక్షణలో అర్థశాస్త్ర విభాగంలో "భారతదేశంలో కమోడిటీ మార్కెట్లలో వ్యవసాయ వస్తువుల సామర్థ్యాన్ని మార్కెట్లలో నష్టభయాలను ధరలలో అస్థిరత అధ్యయనం" అనే అంశం మీద పరిశోధన చేసినందుకుగానూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అర్థశాస్త్రంలో సంపత్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. నేటికీ సంపత్ రాసిన 20కి పైగా వివిధ పరిశోధన పబ్లికేషన్స్ ప్రముఖ ప్రఖ్యాత జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టర్ సంపత్ జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పరిశోధన పత్రాలను ప్రచురించారు. అనేక వేదికలపై రిసోర్స్ పర్సన్‌గా వివిధ టెక్నికల్ సెషన్లలో ప్రసంగించారు. పేద కుటుంబంలో పుట్టిన సంపత్ సోషల్ సైన్స్‌లో కూడా పట్టుదలతో ఒక ప్రణాళికతో చదవడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని నిరూపించారు. ప్రస్తుతం సంపత్ అర్థశాస్త్ర సహాయ ప్రొఫెసర్‌గా, అర్థశాస్త్ర పాఠ్య ప్రణాళిక సంఘం చైర్మన్‌గా తెలంగాణ యూనివర్సిటీ నిజామాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ వాకాటి కరుణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి, సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పున్నయ్య, రవీందర్‌రెడ్డి, డాక్టర్ నాగరాజు పాత, డాక్టర్ స్వప్న, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ దత్తహరి శుభాకాంక్షలు తెలిపారు.



డాక్టరేట్‌ను అందజేస్తున్న ప్రణాళిక సంఘం అధ్యక్షులు

ఆశా కార్యకర్తల బకాయిలు చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

నవతెలంగాణ-పర్ని(చందూర్)

దసరా పండగను దృష్టిలో పెట్టుకొని ఆశా కార్యకర్తల బకాయి వేతనం వెంటనే చెల్లించాలని మోస్రా పీహెచ్‌సీ ఆశా యూనియన్ అధ్యక్షురాలు ఆంయా డిమాండ్ చేశారు. శనివారం చందూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ.. వేతనాలు రాకపోవడంతో దసరా పండగను ఆశా కార్యకర్తలు ఎలా జరుపుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తల కుటుంబాలు దసరా పండగ రోజు ఉపవాసం ఉండాలా? అని ప్రశ్నించారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కోశాధికారి శంకరమ్మ, ఆశా కార్యకర్తలు సరోజ, రాధ, లక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

భారత జాగృతి ఆధ్వర్యంలో 18న బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

పట్టణంలోని తలపెట్టిన 18న బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి రావు కోరారు. శనివారం బోధన్ తాలుకా రైస్‌మిల్ అసోసియేషన్‌లో మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శక్కర్‌నగర్ చౌరస్తా నుండి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు వేలాది మందితో ర్యాలీగా వెళ్లి సుమారు పదివేల మంది ఆడపడుచులతో బతుకమ్మలను ఆడుతారని తెలిపా రు. ఈ కార్యక్రమానికి బోధన్ నియోజకవర్గ మహిళలు పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అలాగే బోధన్ శాసనసభ్యులు షకీల్ అమెర్ హాజరవుతారని పేర్కొన్నారు. కావున మహిళలందరూ ఈ బంగారు బతుకమ్మలతో స్వాగతం పలుకాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో భారత్ జాగృ తి బోధన్ నియోజకవర్గ కన్వీనర్ గట్టు హరికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి భరద్వాజ్, జాగృతి యువజన విభాగం బోధన్ నియోజకవర్గ కన్వీనర్ న్యావనంది శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు ఇబ్రహీం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీంద్ర యాదవ్, స్థానిక కౌన్సిలర్స్ దూప్‌సింగ్, గంగాధర్ గౌడ్, సత్యం, తోకల గంగాధర్, గుమ్ముల అశోక్‌రెడ్డి, అశ్వక్ అలీ, బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు శంకర్‌గౌడ్, ఇతర విభాగాల అధ్యక్షులు, యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాగృతి జిల్లా అధ్యక్షుడు

రైతు సదస్సుకు తరలిన బోధన్ కిసాన్ మోర్చా నేతలు



రైతు సదస్సులో పాల్గొన్న నేతలు

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ నియోజకవర్గ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శనివారం ఉదయం రైతు సదస్సుకు బిజెపి నేతలు తరలివెళ్లారు. హైదరాబాద్‌లో నిర్వహించే రైతు సదస్సుకు బిజెపి నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి తెలిపారు. దేశ అభివృద్ధి, సంక్షేమం బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యపడిందని ఆయన అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత బిజెపికి దక్కుతుందని పేర్కొన్నారు.

నేటి నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

● మండపాలు సిద్ధం

నవతెలంగాణ-ఎడపల్లి

నేటి నుంచి దుర్గామాత దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాను న్నాయి. ఇందులో భాగంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు మండపాలను విద్యు త్ దీపాలతో అలంకరించారు. ఆదివారం సాయంత్రం అమ్మవారిని భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేయ నున్నారు. అందుకు తగ్గట్లుగా ఎడపల్లి, మంగళ్‌పాడ్, కుర్నాపల్లి, జానకంపేట్, ఏఆర్పీక్యాంప్, పోచారం, అంబం.వై తదితర గ్రామాలలో ఏర్పాట్లు చేశారు. ఆదివారం నుండి తొమ్మిది రోజులపాటు గ్రామాలలో పూజా కార్యక్రమాలను ఉదయం, సాయంత్రం దేవి విగ్రహాల వద్ద నిర్వహించనున్నారు.

ప్రశాంతంగా చేపట్టుకోవాలి

ఆదివారం నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న దశలో మండపాల నిర్వాహకులు బాధ్యతగా ఉంటూ భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా ఉత్స వాలు జరుపుకోవాలని ఎడపల్లి ఎస్సై విక్రం కోరారు. ప్రతి మండపాల వద్ద నిర్వాహకులు ఉండాలన్నారు. అలాగే సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తూ తాను కూడా అన్ని గ్రామాలను పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు.



ఎస్సై విక్రం